

బోరు ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్ : తమ దాహార్తిని తీర్చేందుకు బోరు వేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కోళ్లబైలు పంచాయతీ, వెంకటేశ్వరపురం ప్రజల అవసరార్థం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో శుక్రవారం కోళ్లబైలు పంచాయతీ ఇన్‌ఛార్జి రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో బోరులో మోటార్, పైపులు అమర్చి నీరు విడుదల చేశారు. బోరు నుంచి సమృద్ధిగా నీరు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని వెంకటేశ్వరపురం వాసులు తనకు తెలియజేయగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి కెళ్లాలనని చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి బోరు వేయించడంతో సమృద్ధిగా నీరు పడ్డాయన్నారు.ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో కోళ్లబైలు పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక ప్రజలు మాట్లాడుతూ తమ నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే, టిడిపిఇన్‌ఛార్జికి ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ శ్రీనాథ్, మోహన్ రెడ్డి, రెడ్డిరాయల్, చలపతి, శివానంద నాయక్, రంగయ్య, పూర్ణేంద్ర, ఈశ్వరయ్య, శివన్న, ఆర్టీసీ రమణ, అమర, జయరాం, శివ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-ములకలచెరువు

జిఎన్ఎస్ఎస్-హెచ్ఎన్ఎస్ఎస్ అనుసంధాన పైప్‌లైన్ పథకం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో అన్నగారిపల్లి, సుంచువారిపల్లి, గ్రామాల్లో పర్యటించి పైప్‌లైన్ కోసం తవ్విన కాలువలను పరిశీలించి రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యాన్ని స్థిరీకరించడంతోపాటు తాగునీటిని అందించడమే లక్ష్యంగా జీఎన్ఎస్ఎస్- వాచ్ఎన్ఎస్ఎస్ అనుసంధాన పనులను రూ.4,374 కోట్లతో ప్రతిష్టాత్మకంగా గత ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రాజెక్టు పూర్తికి రెండేళ్ల సమయం కేటాయించినప్పటికీ, రెండేళ్లలో కాలువలు తవ్వకం కూడా జరగలేదని అన్నారు. ప్రతిష్టత్మాకంగా ప్రారంభించిన ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం భూములు కోల్పోయి నిర్వాసితులు అయ్యే వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇచ్చి, పునవాసం కల్పించాల్సిన ప్రభుత్వ పెద్దలు భూములు లాక్కుని నష్టపరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, తంబళ్లపల్లి, పెద్దమండెం మండలాల్లో 250 మందికి పైగా రైతులును రోడ్డున పడేసిన ఘనత గత వైసిపి ప్రభుత్వందేనని అన్నారు. ఒక్క రైతుకు కూడా నోటీసులు ఇవ్వకుండా ఎకరాకు రూ.6లక్షలుఇస్తామని నోటిమాటగా చెప్పి సి ఫారంలో సంతకాలు



రైతులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

చేపించుకున్న ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహారించిందన్నారు. బహిరంగ మార్కెట్ లో రూ.12లక్షలు పలుకుతున్న భూములకు రూ.6 లక్షలు ఇస్తామనడం రైతులను ముంచడానికే అన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి భూములు కోల్పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, భూమికి, భూమి ప్రత్యామ్నాయం చూపించాలని, పునరావాసం, పునరనిర్మాణం ద్వారా ఇళ్ల స్థలాలు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, రైతులు శంకర, మహాదేవ, కృష్ణారెడ్డి, ప్రతాప్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో ప్రగతిని సాధించాలి

- కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ప్రణాళిక బద్ధంగా ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లాలో ఇళ్ల నిర్మాణ ప్రగతి, 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, వ్యక్తిగత మరుగుదొడ్ల జియో టాగింగ్ అంశాలలో ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఎ, ఎఇ, మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిఆర్‌డిఎ ఎపిఎం, డ్వామా పీడీ, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఒక గూడు కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇప్పటికే ఇళ్లు మంజూరై వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న వారు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వారం వారం స్టేజివారీగా ఇళ్ల నిర్మాణంలో తప్పనిసరిగా ప్రగతి సాధించాలన్నారు. విధుల పట్ల బాధ్యతారహితంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల వారీగా ఆయా స్టేజిలలో పెండింగ్‌లో ఉన్న ఇళ్లు ఎన్ని, వాటిని ఏ విధంగా పూర్తి చేస్తారు, ఇందుకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక ఏమిటి, ఇందులో వారం, పక్షం, నెల వారిగా ఏ విధంగా లక్ష్యాన్ని పూర్తి చేస్తారన్న వివరాలను ఎంపిడిఒ, హౌసింగ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను సమీక్షించి



అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

తగు సూచనలు జారీ చేశారు. ప్రతి బుధవారం హౌసింగ్ ఎఇ మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఎపిఒ, ఎపిఎం, పంచాయితీ సెక్రటరీలతో స్టేజి వారి గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎంపిడిఒ సమావేశం నిర్వహించాలన్నారు. ఎంతమందికి రుణాలు అవసరం, మొదటి రుణం ఎంతమంది పొందారు, రెండవ రుణానికి ఎంత మందికి అర్హత ఉంది, ఎంతమందికి రుణాలు మంజూరు చేశారన్న వివరాలను సమర్పించాలని సూచించారు. ప్రతి శనివారం వారి పరిధిలోని ఒక లేఅవుట్ ను తప్పనిసరిగా సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీరో శాతం ప్రగతి ఉన్న సచివాలయాల కార్యదర్శులతో సమీక్షించి కారణాలు అడిగి తెలుసుకుని, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలన్నారు. హౌసింగ్, డిఆర్‌డిఎ, డ్వామా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే గృహ నిర్మాణంలో ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఇక్కడ సమన్వయం కొరవడరాదని, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. వచ్చేవారం మరలా సమీక్షిస్తామని, అప్పటికి స్టేజి వారి ప్రగతి సాధించని వారిపై తప్పనిసరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో హౌసింగ్, డిఆర్‌డిఎ పీడీలు శివయ్య, సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ డిఇ, ఎఇ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎపిఎం, ఎపిఒ పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

అసంబద్ధ విధానాలతో ఉపాధ్యాయులు బలి : యుటిఎఫ్



నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పాఠశాల విద్యాశాఖలో అధికారులు తీసుకుంటున్న అసంబద్ధ, ఏకపక్ష విధానాల వల్ల ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆందోళన చెందుతూ ప్రాణాలు కోల్పోతున్నారని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.హరి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు ఎంఇఒ కార్యాలయం నుంచి ప్రశ్న పత్రాలు తీసుకుని వస్తూ రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు యన్.శిద్దయ్య శెట్టి దుర్మరణం చెందడం పట్ల చింతిస్తూ భోజన విరామ సమయంలో చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయుల పట్ల మొండి వైఖరి అవలంభిస్తున్నాయని అన్నారు. గతంలో కరోనా సమయంలో కూడా నాడు-నేడు పనుల పేరుతో అధికారుల వైఖరి వల్ల ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడి ప్రాణాలు కోల్పోయారన్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనైనా ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేస్తుందని ఆశించామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి తేలికగా జరగాల్సిన పనులు కూడా ప్రహసనంగా మారుస్తున్నారన్నారు. ప్రశ్న పత్రాలు మండల కేంద్రం నుండే తెచ్చుకోవాలని, పని సర్దుబాటు ప్రక్రియ, రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు, అనవసర యాప్‌లు, ఆన్‌లైన్ పనులు మొదలైన బోధనేతర పనులు జరగాల్సిందేని మొండిగా వ్యవహరించడం జరుగుతోందని ఆవేదన చెందారు. ప్రతివారం ఉపాధ్యాయ సంఘా లతో చర్చలు జరుగుతున్నాయి కానీ సూచనలు, వినతులు పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు అన్వర్‌బాషా, మహేంద్ర, సుదర్శన్, శివ నర్సింహులు, క్రిష్ణకుమారి, ప్రమీల, పరిమళ, పద్మజ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ బెదిరింపుతో

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి అర్బన్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ బెదిరింపులు తాళలేక రామాంజనేయులు అలియాస్ శ్రీ ధర్ అనే బిటెక్ విద్యార్థి శుక్రవారం గుళికల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రాయచోటి మండలం మాధవరం గ్రామం కంచరపల్లె కాలనీకి చెందిన కాల్వపల్లి రామాంజనేయులు రాయచోటిలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులు జీవనాధారం నిమిత్తం కువైట్‌కు వెళ్లారు. కానిస్టేబుల్ విద్యార్థి రామాంజనేయులు ఇంటికి వెళ్లి ఇంటినుంచి బయటకు లాక్కొచ్చి ఓ అమ్మాయి వద్ద నుంచి బంగారం తీసుకొచ్చావని, ఆ బంగారం ఇవ్వాలంటూ విద్యార్థిపై దాడి చేయడంతో పాటు దుర్భాషలాడినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. 'సార్ నాకు ఏమి తెలియదు' అని ఆ విద్యార్థి చెప్పిన కూడా ఆ కానిస్టేబుల్ వినిపించుకోకుండా కొట్టాడంటూ ఆరోపించారు. దీంతో మనస్థాపానికి గురైన విద్యార్థి ఇంట్లో ఉన్న గుళికల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బంధువులు తెలిపారు. అపస్మార స్థితిలో ఉన్న విద్యార్థిని బంధువులు రాయచోటిలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ



చికిత్స పొందుతున్న బాధితుడు రామాంజనేయులు

వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని సంకల్ప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఆ విషయం తనకు తెలియదని, ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.



నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ అవార్డు అందుకుంటున్న భాస్కర్ రెడ్డి

'సిఎన్ఆర్'కు పురస్కారం

ప్రజాశక్తి-పీలేరు

ఆజ్‌తక్, ఇండియా న్యూస్, మేడ్ గేట్ టుడే సంయుక్తంగా న్యూఢిల్లీలో టాప్ నోచ్ ఫౌండేషన్ అటల్ సమ్మాన్ సమారోహ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులకు అటల్ అఛీవ్‌మెంట్ ఎక్సలెన్సీ అవార్డు - 2024 ప్రదానం చేశారు. విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అన్నమయ్య జిల్లా, పీలేరు సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు 'నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్' అవార్డు దక్కింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాంపాల్ మేఘవాలే, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఖాన్ సాహు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్స్, ప్రముఖ నటి కాజల్ అగర్వాల్, రాజస్థాన్ మాజీ గవర్నర్ కలరాజ్ మిశ్ర, ఎన్‌జివి ఇటలీకి ప్రెసిడెంట్, సిఇఒ రోసా బరోని చేతులు మీదుగా సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ చింతల విజయభాస్కర్ రెడ్డి పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పీలేరులో మీడియాతో మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. తమ విద్యా సంస్థకు ఈ అవార్డు రావడం ఆనందం ఉందని, విద్యార్థులకు మరింత భాద్యతగా నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రమిస్తామని తెలియజేశారు. కళాశాల అభివృద్ధి, ఖ్యాతికి తోడ్పాటు అందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ లావణ్య, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

పరిటాల రవి హత్య కేసులో

నిందితులకు బెయిల్ మంజూరు

ప్రజాశక్తి - కడప అర్బన్

పరిటాల రవి హత్య కేసులో కడప సెంట్రల్ జైలులో ఉన్న ఐదుగురు నిందితులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 18 ఏళ్ల తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. బెయిల్ పొందిన నిందితుల్లో ఎ-3 పండుగ నారాయణరెడ్డి, ఎ-4 రేఖమయ్య, ఎ-5 భజన రంగనాయకులు, ఎ-6 వడ్డే కొండ, ఎ-8 ఓబిరెడ్డి ఉన్నారు. హైకోర్టు షరతుల ప్రకారం ప్రతి సోమ వారం పోలీసుల ఎదుట హాజరు కావాలి. రూ.25వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలి. జైలు నుంచి విడుదలైన తర్వాత ప్రవర్తన సరిగా లేకపోతే బెయిల్ రద్దు చేస్తారు. 2005, జనవరి 24న అనంతపురం జిల్లా పెనుకొండలో టిడిపి నేత పరిటాల రవి హత్యకు గురయ్యారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురి నిందితులకు 18 ఏళ్ల తర్వాత బెయిల్ మంజూరు చేశారు. ఐదుగురిలో నలుగురు కడప నుంచి మరొకరు వైజాగ్ కోర్టులో బెయిల్ పొంది విడుదలయ్యారు.



కడప సెంట్రల్ జైలు నుంచి విడుదలై వస్తున్న నిందితులు



కళ్ళకు గంతలతో నిరసన తెలుపుతున ప్రజాసంఘాల నాయకులు

అమిత్‌షా తక్షణమే క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-పీలేరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం మాలమహానాడు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో నిరసన చేపట్టారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు షామియానా షఫీ హాజరయ్యారు. ముందుగా వారు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాద మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో - కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఎవరైనా అవమానించాలని చూస్తే తాము ప్రత్యామ్నాయ శక్తిగా అవతరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, జాస్ స్టేట్ లీగల్ అడ్వైజర్ గుండ్లూరు సదశివ, జిల్లా మహిళా అధ్యక్షులు గుండ్లూరు రాజేశ్వరి, బంజారా సేవా సంఘం పీలేరు నియోజకవర్గ ఇంచార్జి బుక్కే హరి నాయక్, డిబిఎస్ఎఫ్ అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, బాస్ జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య, మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కార్యదర్శి మద్దెల బాలగంగాధర్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించడం తగదు : బిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై బిఎస్‌పి నాయకులతో కలిసి ఆర్‌టిసి బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత, తొలి న్యాయశాఖ మంత్రి అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడమంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనన్నారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా అమిత్ షాను మంత్రి పదవి నుంచి తప్పించి, భారత ప్రజలకు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అమిత్ షా చిత్రపటాలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బిఎస్‌పి నాయకులు

రాయలసీమ సదస్సును జయప్రదం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ప్రజాశక్తి-రాయచోటి

విద్యుత్ కార్మిక ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ కడపలో తలపెట్టిన రాయలసీమ జిల్లాల ప్రాంతీయ సదస్సుకు ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయ ఆవరణంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎవి.రమణ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 25 వేల మంది కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, అరియర్స్ ఇవ్వాలని, విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేల రాయలసీమ సదస్సును కడపలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ సదస్సులు నిర్వహించి ఉద్యోగులను, కార్మికులను, సంఘటిత పరిచి భవిష్యత్ కార్యాచరణ చేపడతామన్నారు. 22న ఛలో కడప కార్మిక ఉద్యోగుల ప్రాంతీయ సదస్సుకు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుఇసిడబ్ల్యూయు డిస్కం అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యంరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డప్ప, అమర్నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, ఖాదర్ బాషా, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నగేష్ గౌడ్, శ్రీనివాసులురెడ్డి, రామాంజులు, రెడ్డిశ్రీధర్, తదితర కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ లోకేష్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి

- మాలమహానాడు డిమాండ్

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన దళిత యువకుడిపై విచక్షణా రహితంగా దాడిచేసిన తంబళ్లపల్లె ఎస్ఐ లోకేష్‌రెడ్డిని సస్పెండ్ చేసి, సమగ్ర విచారణ జరిపించాలని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం డిమాండ్ చేశారు. శుక్రవారం మదనపల్లె ప్రెస్ క్లబ్‌లో బాధితుని కుటుంబంతో కలిసి మాల మహానాడు సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలం పంచాలమర్రికి చెందిన పసుపులేటి రాజశేఖర్ తన తల్లిని దూషించిన నాగరాజుపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్తే.. విచారించాల్సిన ఎస్ఐ ఎదుటి వారికే వత్తాసు పలుకుతూ దళితుడైన రాజశేఖర్ ను తీవ్రంగా కొట్టి గాయపరచడం హేమమైన చర్య అని అన్నారు. దళితుల పట్ల వివక్ష చూపుతున్న ఎస్ఐ గతంలో నిమ్మనపల్లి, తంబళ్లపల్లిలో దళితులైన టిడిపి కార్యకర్తలు పైన ఉద్దేశపూర్వకంగానే దాడి చేసి, రౌడీషీట్లు తెరుస్తానని బెదిరించారని అన్నారు. ఇలాంటి పోలీస్ అధికారిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో డిఎస్‌పి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే డిఎస్‌పి స్పందించి బాధితులకు



మాట్లాడుతున్న సుదర్శనం

న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమలా చంద్రయ్య, గుండాల మనోహర్, మల్లెల మోహన్, లక్ష్మీపతి, అప్పయ్య, రమేష్, రమణ, ఎలక్ట్రిషన్ మోహన్, నారాయణ, రమణ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓడినా రోజాకు బుద్ధిరాలేదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గత ఎన్నికల్లో చిత్తుగా ఓడినా నగరి మాజీ ఎమ్మెల్యే ఆర్.కె.రోజాకు బుద్ధి రాలేదని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పెన్షన్లను పెంచి అరియర్స్‌తో పాటు అందజేయడం, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రిమండలిలో ఆమోదించి ప్రారంభించారని అన్నారు. టిటిడి విఐపి దర్శన టికెట్లను దొంగగా అమ్ముకున్న చరిత్ర మీదని, అటువంటి మీకు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు.మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపికి ఇకపై రాష్ట్రంలో చోటులేదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని పేర్కొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌జె.వెంకటేష్



టోర్నమెంట్ నిర్వాహకులకు నగదును అందిస్తున్న సాయివికాస్

క్రికెట్ టోర్నమెంట్‌కు రూ.25 వేలు అందజేత

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని టి.కమ్మపల్లి పంచాయతీ టి.బలిజిపల్లి గ్రామ యు వత నిర్వహించే టి. బలిజిపల్లి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌కు ముక్కా సాయి వికాస్ రెడ్డి శుక్రవారం రూ.25వేలు ముక్కా ఫౌండేషన్ ద్వారా విరాళం అందించారు. ఈ సందర్భంగా సాయివికాస్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని యువతకు పిలుపునిచ్చారు. టీ బలి జిపల్లి యువత మాట్లాడుతూ అడిగిన వెంటనే విరాళంగా రూ.25వేలు అందించి నందుకు సాయివికాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కటికం నాగేంద్ర, శివశంకర్, మల్లి కార్జున, సాయి, చరణ్, శివ, సతీష్, సుబ్రహ్మణ్యం, కుమార్ పాల్గొన్నారు.

సచివాలయంలోకి ప్రవేశించిన మాజీ వాలంటీర్

-చాకచాక్యంగా పట్టుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని గట్టు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం ఎవరూ లేని సమయంలో ఉదయం 8.30 గంటలకు మాజీ వాలంటీర్ యాసీన్ సచివాలయంలోకి ప్రవేశించాడు. కంప్యూటర్‌లో నిక్షిప్తమైన పలు రికార్డుల విషయంలో డేటాను చోరీ చేసినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. వాలంటీర్ ప్రవేశించడాన్ని గమనించిన స్థానికులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఉన్నతా ధికారులు ప్రత్యేక చొరవ చూపి సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



మాట్లాడుతున్న పీడీ వెంకటరత్నం

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-చిన్నమండెం

చిన్నమండెం మండల పరిధిలో జరిగినటువంటి 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జరిగిన ఉపాధి హామీ పనుల పైన శుక్రవారం ఉపాధి హామీ కార్యాలయంలో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీడీ వెంకటరత్నం, ఎంపిడిఒ శేఖర్‌నాయక్, ఎపిడి లక్ష్మీ నరసయ్య, ఎపిఒ మాధవి హాజరయ్యారు. ఈ 2013-24 ఆర్థిక సంవత్సరానికి గాను 1486 పనులు చేశారని మొత్తం పనుల విలువ 13,76, 09,165 రూపాయలని, ఇందులో వేతనాలకు గాను 9,54,12,563 రూపాయలు, మెటీరియల్ కొరకు 4,21,96,602 రూపాయలు ఖర్చు చేశారని ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. సామాజిక తనిఖీ అధికారి 1,15,276 రూపాయల రికవరీకి ఆదేశించారు. ఇందులో రూ.8255లు రూపాయలు రికవరీ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్‌టిఎం లోకేష్‌రెడ్డి, ఎస్ఆర్‌పి సిహెచ్ సుబ్బారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంధనాన్ని పొదుపు చేయండి :డిఇ

ప్రజాశక్తి-కలికిరి

ఇంధనాన్ని పొదుపు చేసి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ట్రాన్స్‌కో డిఇ శివయ్య ప్రజలను కోరారు. జాతీయ ఇంధన పొదుపు వారాసువాల్లో భాగంగా శుక్రవారం కలికిరిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలికిరి క్రాస్ రోడ్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు ఇంధనాన్ని పొదుపు చేసి, వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి సహకరించాలని అన్నారు. తద్వారా భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎఇ ముబ్బర్ రెహమాన్, ఇఆర్ఒ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



మానవతకు విరాళం చెక్కును అందజేస్తున్న దాతలు

మానవత సంస్థకు విరాళం

ప్రజాశక్తి-పీలేరు

మానవత సంస్థకు ఇతోధిక సాయం అందించి ఓ దాత తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పీలేరు పట్టణం, అయ్యప్పరెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు రాచపల్లె రాజగోపాల్ రెడ్డి దంపతులు శుక్రవారం తన తల్లిదండ్రులు సిద్ధారెడ్డి రామసుబ్బమ్మల వర్ధంతి సందర్భంగా మానవత సంస్థకు రూ.5116 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ పీలేరుకు చెందిన మానవత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు సంతృప్తి చెంది తన వంతు సహాయాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. తమ విరాళం చెక్కును మానవత సంస్థ నిర్వాహకులు వంగిమళ్ల రామచంద్ర, శెట్టి సుబ్రమణ్యం, వైవి రమణ, రాచపల్లి కృష్ణమూర్తి, పొతంశెట్టి రమేష్‌లకు అందించారు. దీంతో స్వస్థ నిర్వాహకులు స్పందిస్తూ తమ సంస్థకు విరాళమిచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-గాలివీడు : స్థానిక పట్టణంలోని గేటు నాలుగు రోడ్ల కూడలిలో రెవిన్యూ స్థలాన్ని ఆక్రమించి షెడ్లు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చినా స్పందించక పోవడంతో పోలీసుల పర్యవేక్షణలో ఆక్రమణలు తొలగించినట్లు తహశీల్దార్ జె.భాగ్యలత పేర్కొన్నారు. రాయచోటి, మదనపల్లి రోడ్డు, పోనంపేట్ రోడ్డు, రోడ్లు భవనాల స్థలం కూడా ఆక్రమణకు గురైందని, వారికి కూడా నోటీసులు అందించి ఆక్రమణ తొలగిస్తామని చెప్పారు. శుక్రవారం షెడ్లు నిర్మించుకొని వ్యాపారాలు చేస్తున్నవారిని జెసిపి యంత్రాలతో తొలగించడంతో వ్యాపారులు ఆందోళన చేపట్టారు. 35 ఏళ్ళుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి.వెంకటసుబ్బయ్య ఎస్ఐ పి.రామకృష్ణ, విఆర్ఒ రవీందర్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, ఆర్ఎంపి సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆక్రమణలు తొలగింపజేస్తున్న రెవెన్యూ అధికారులు

పశువులతో ట్రాఫిక్‌కు అంతరాయం

-ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
-పట్టని అధికారులు

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని గువ్వలచెరువులో జాతీయ రహదారిపై అడ్డంగా పశువులు పడుకోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి 10 గంటలకు నుంచి పగలు మేపుకు వెళ్లే వరకు రోడ్డుపైనే ఉండడం వల్ల ప్రమాదాలు తప్పడం లేదు. జాతీయ రహదారి కావడంతో నిత్యం వాహనాలు రాకపోకలు సాగి స్తుంటాయి. కొండ ప్రాంతం కావడంతో ఆవుల యజమానులు పశువులను మేపు కోసం అడవి తోలడం, ఇంటికి వచ్చిన తర్వాత పశువుల పాకలు లేకపోవడం వల్ల వదిలేస్తున్నారు. రాత్రి 10 గంటలు దాటిందంటే రోడ్డుపై జన సంచారం లేకపోవడం వల్ల రోడ్డుపైకి వచ్చి అక్కడే పడుకోవడం వాటికి అలవాటుగా మారిపోయింది. వాహన దారులు ఘాట్ రోడ్డులో ఏమరపాటుగా వాహనాన్ని నడిపితే ప్రమాదం జరగడం తథ్యమని ఆవేదన చెందుతున్నారు. ఇటీవల108 డ్రైవర్ రోడ్డుపైన పశువులను తప్పించబోయి మృత్యువాత పడ్డారు.



జాతీయ రహదారిపై పడుకొని ఉన్న ఆవులు

ఇలా నిత్యం ఆవులు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. హైవే సిబ్బంది, గువ్వలచెరువు పంచాయతీ అధికారులు పశువులను రోడ్డుపై రానివ్వకుండా వాటి యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రమాదాలను నివారించాలని వాహన దారులు కోరుతున్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



ములకలచెరువు : మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం తహశీల్దార్ పుల్లారెడ్డి, అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డాక్టర్ పి.మదనమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరంలో వివిధ శాఖాధికారులతో కలసి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అన్నారు. 45 రోజుల పాటు జరిగే రెవెన్యూ సదస్సులకు ప్రజలు అర్జీ రూపంలో తమ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఇకనుంచి భూ సమస్యలపై భాదితులు కార్యాలయాల చుట్టూ తిరగడం కాకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో మీభూమి-మీహక్కు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఫ్రీ హోల్డ్, మ్యుటేషన్, 22ఎ,డికెటి రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతోందన్నారు. బాధితులు తమ సమస్యలు అర్జీ రూపంలో తెలియజేసి రశీదు పొందాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖాధికారి గుణశేఖర్ పిళ్ళై, దేవాదాయశాఖాధికారి విశ్వనాథ్, వీరభద్ర స్వామి ఆలయ ఇఒ రమణా రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పెద్దిరెడ్డి, రామాంజులు రెడ్డి, సుబ్బారెడ్డి,పెద్దయ్య, విఆర్ఒ నవీన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ములకలచెరువు :** భూ దోపిడీ నుంచి ప్రజలను రక్షించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తంబళ్లపల్లి టిడిపి ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ములకలచెరువు మండలం, గూడుపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్య బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. అనుక్షణం ప్రజల మంచి కోసం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం రక్షణ కోసం శ్రమిస్తున్న మనకూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత కూడా ఇప్పుడు మన ప్రభుత్వం చేపట్టిందన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించే లాగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024ను ప్రవేశపెట్టింది. ప్రతి ఒక్క కుటుంబానికి వారి వారి భూములను తిరిగి తెచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వ అధికారుల దృష్టికి లేదా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పోతుల సాయినాథ్, రాష్ట్ర టిడిపి బిసి సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.వి.రమణ, మాజి సర్పంచ్ ఎర్రగుడిసురేష్, సర్పంచ్ సంధ్య జనార్ధన్‌రెడ్డి గూడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జి.నారాయణ, టిడిపి బూత్ యూనిట్ ఇన్‌ఛార్జి సుబ్బి నాయుడు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. **వీరబల్లి :** రెవెన్యూ సదస్సులో బాధిత భూ సమస్యల రైతులను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ శ్రావణి పేర్కొన్నారు. శమండలంలోని పెద్దివీడు సచివాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవిన్యూ 8, రిజిస్ట్రేషన్ డెప్త్ 2, ఎండోమెంట్ 1, ఎంపిడిఒ1, అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. తహశీల్దార్ శ్రావణి, విఆర్ఒ జయలక్ష్మి, పంచాయతీలు సెక్రెటరీ శ్రీపద్మజ, మండల సర్వేయర్ సులోచన, మహేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్ కుమార్, సర్వేర్ పూర్ణ కుమార్, ప్రజలు పాల్గొన్నారు. **కలికిరి:** గ్రామాలలో రెవెన్యూ సదస్సులతోనే భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని డిప్యూటీ తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.మేడికుర్తి గ్రామం నందు గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ సదస్సులో మేడికుర్తి గ్రామానికి సంబం ధించి భూ సమస్యలపై 54 అర్జీలు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేర్ రెడ్డప్ప, ఎండోమెంట్ అధికారి, విఆర్ఒ శ్రీనివాసులు, మేడికుర్తి గ్రామ సర్పంచ్ సిద్ధప్ప గారి నాగవేణి నాగేంద్ర, అటవీశాఖ అధికారి, సచివాలయ సిబ్బంది, ఏఎస్ఐ మధుసూదనాచారి, పోలీసు సిబ్బంది, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచంద్ర యాదవ్, రాఘవేంద్ర యాదవ్, రైతులు పాల్గొన్నారు.

కుల నిర్మూలన, స్టేట్ సోషలిజం సాధనే 'బాస్' లక్ష్యం

-29న కుల దహనం పేరుతో చైతన్య సభ
- వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్

ప్రజాశక్తి మదనపల్లె అర్బన్

సమ సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశించిన, కుల నిర్మూలన. స్టేట్ సోషలిజం సాధించడమే లక్ష్యంగా భారతీయ అంబేద్కర్ సేన (బాస్) పోరాటం కొనసాగిస్తోందని, ఆసంస్థ వ్యవస్థాపకుడు పిటిఎం శివప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కాలనీ గేట్ వద్ద ఆయన బాస్ జెండాను ఎగురవేసి 13వ వార్షికోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం బాస్ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత విశ్రాంత ఎంఇఒ ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప బాస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కరణ ఉద్యమానికి కొనసాగింపుగా ఆవిర్భవించిన విప్లవ విశాల వేదికగా బాస్ సంస్థను అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌టి, ఎస్‌సిలకు ఇళ్లకు ఉచిత విద్యుత్ సాధించిన ఘనత బాస్ సంస్థకే దక్కుతుందన్నారు. 29న కుల దహనం పేరుతో మదనపల్లెల్లో కుల నిర్మూలనా చైతన్య సభ జరుగుతుందని చెప్పారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, ఎక్సైజ్ సీఐ జవహర్ బాబు, విశ్రాంత ఎఎస్‌పి పెద్దయ్య, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మండెం ప్రభాకర్, ఉద్యోగ నాయకులు మంచూరి మారెప్ప, మలారి గిరిబాబు, నరసింహులుబాస్ నాయకులు నీరుగట్టి రమణ, టి.ఎ.పీర్ బాషా, ముత్యాల మోహన్,సభ్యులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** భారతీయ అంబేద్కర్ సేన (బాస్) 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బి.కొత్తకోట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. బస్టాండు కూడలిలో వున్న బి.ఆర్.అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి, బాస్ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మిఠా యిలు పంచి, బాస్ ఆవిర్భావం గురించి వివరించారు.ఈ సందర్భంగా బాస్ నాయకులు మాట్లా డుతూ ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ ఏడాదిలో అడుగుపెట్టిన శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో బాస్ సమన్వయ కమిటీ సభ్యులు కెవి.రమణ, బాస్ జిల్లా కమిటీ సభ్యులు సింగన్న, సచిన్, బాస్ మండల కమిటీ అధ్యక్షులు పలక వెంకటేష్ పాల్గొన్నారు. **రాయచోటి:** సశాస్త్రీయమైన



మదనపల్లి : 'బాస్' వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

భారతదేశ మూల సంస్కృతిని కాపాడుకుందాం అని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య పేర్కొన్నారు. భారతీయ అంబేద్కర్ సేన 13వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులైన బుద్ధుడు, పూలే, అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పిటిఎం శివప్రసాద్ మదనపల్లి కేంద్రంగా భారతీయ అంబేద్కర్ సేనను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధాన కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మూడే శంకర్ నాయక్, భారతీయ అంబేద్కర్ సేన నియోజక వర్గ నాయకులు సి.రమేష్ బాబు, సి.పామయ్య, పి.సహదేవ, బి.సుధాకర్, పి.పవన్ కుమార్, జె.చంద్రమౌళి, సురేంద్రబాబు, జె.మహేష్‌లు పాల్గొన్నారు. **పీలేరు:** భారతీయ అంబేద్కర్ సేన దినోత్సవాన్ని పీలేరులో అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో ఈ వార్షికోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీనివా సులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం బాస్ జెండాను ఆవిష్కరించి, భాస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, నాయకులు నాగేశ్వరరావు, పల్లె పోగు హరినాథ, ఎర్రబల్లి మల్లికార్జున, గురవయ్య, రామకృష్ణ, రాంబాబు, శివకుమార్ పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే



పుల్లంపేట : సిఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న శ్రీధర్, వరలక్ష్మి

ప్రజాశక్తి-పీలేరు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బాధితులకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పీలేరు నియోజవర్గ పరిధిలో ప్రమాదాలు, అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం పొందుతున్న 12 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేషీ నుండి మంజూరైన నిధుల చెక్కులను శుక్రవారం కలికిరిలోని తన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. **పుల్లంపేట :** నియోజకవర్గ పరిధిలోని ఆరుగురు బాధితులకు రూ.11,16, 851లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం నియోజవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపనందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. కండినతి లక్ష్మి రూ.65వేలు, రామదుర్తి సుబ్బరామరాజు రూ.95వేలు, తులసి గారి అశోక్ కుమార్ 46వేలు, భీమిశెట్టి బలరామయ్య రూ.4లక్షలు, ఓబినేని ప్రగతి యాదవ్ రూ.3లక్షలు, ఆవుల పద్మావతి రూ.1.92లక్షల చెక్కులను అందించారు. **మదనపల్లె అర్బన్** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితుడికి సిఎం సహాయనిధి నుంచి వచ్చిన రూ.5 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనయుడు జునైద్ అక్బరీ బాధితుడి ఇంటికెళ్లి అందించారు. పట్టణంలోని కురవంకలో నివాసమున్న నూర్జహాన్ కుమారుడు బావాజాన్ లివర్ మార్పిడి చికిత్సకు సంబంధించి బెంగళూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. వారికి రూ. 10 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. బావాజాన్ తల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషాని కలిసి తన కుమారుడి వైద్యానికి సహాయం అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. రూ.5 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు కావడంతో చెక్కును ఎమ్మెల్యే తనయుడు, జునైద్ చేతుల మీదుగా కుమారుని తల్లి నూర్జహాన్‌కు అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బెల్లెరెడ్డి ప్రసాద్, డ్యాన్స్ రెడ్డెప్పలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సత్వరం స్పందించే నాయకుడు షాజహాన్ బాషా అని కొనియాడారు.



మదనపల్లి : బాధితుడి తల్లికి చెక్కును అందిస్తున్న జునైద్ అక్బరీ



వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి

వినాయక నగర్‌ను చుట్టుముట్టిన వరద నీరు

-బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే 'ఆకేపాటి'

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆర్‌అండ్‌బి బంగ్లా వెనకవైపు గల వినాయకనగర్‌లోని ఇళ్ళ చుట్టూ చెయ్యేరు నుంచి కన్యకా చెరువుకు కయ్యం కాలువ ద్వారా వరదనీరు చుట్టుముట్టింది. విషయం తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి శుక్రవారం ఉదయం బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించి సమస్యకు పరిష్కారం చూపుదామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెయ్యేరు నుంచి కన్యకా చెరువుకు నీరు అందించే ప్రధాన కాలువ పలుచోట్ల లీకేజీకి గురి కావడం వల్ల ఆ నీరు ఇండ్ల చుట్టూ చేరడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారని అన్నారు. వెంటనే తాను సంఘటనా స్థలికి వెళ్లి సమస్యను పరిశీలించి రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవికి ఫోన్‌లో సమస్యను వివరించి బాధితులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ స్థానిక తహశీల్దార్ అమర్నాథ్‌ను బాధిత కుటుంబాల వద్దకు పంపించారని అన్నారు. కన్యకా చెరువు నీటి సంఘం అధ్యక్షులు బూసెట్టి వెంకటసుబ్బయ్యను ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించాలని ఆదేశించానని అన్నారు. బాధితులు ఎవరు భయపడవద్దని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, ఉప సర్పంచ్ ఇబ్బు, వైసిపి నాయకులు గుండు మల్లికార్జున్ రెడ్డి, నడివీధి సుధాకర్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, అరిగే హరిబాబు, ఆనాల మధు యాదవ్, అజీజ్, సుభాన్, నవాబ్, కరిముల్లా, అన్సర్ భాష, మహబూబ్ బాషా, ముమ్మడిశెట్టి సుధాకర్, పుత్తా శంకర్,బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆకేపాటి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



సూక్ష్మ నీటిపారుదలపై అవగాహన కల్పిస్తున్న ప్రసన్న లక్ష్మి

కరువు రహిత జిల్లాగా మారుస్తాం

ప్రజాశక్తి-కలికిరి

కరువు రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారి వై.ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం కలికిరి, పీలేర్, కెవిపల్లీ, వాల్మీకిపురం, కలకడ మండలాల రైతు సేవ కేంద్రం సిబ్బందికి మైక్రో ఇరిగేషన్ ప్రాథమిక సర్వే, అంతిమ తనిఖీలు, వివిధ పంటలలో నీటి, ఎరువుల యాజమాన్యంపై కృషి విజ్ఞాన్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా మైక్రో ఇరిగేషన్ అమలుకు 77,375 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. నీటి వసతి కలిగిన ప్రతి రైతును గుర్తించి రిజిస్ట్రేషన్‌లు చేసి ప్రాథమిక సర్వేలు పూర్తి చెయ్యాలని, ఐదెకరాలు విస్తీర్ణం కలిగిన రైతులకు 90శాతం రాయితీ, పది ఎకరాల విస్తీర్ణం కలిగిన రైతులకి 70శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వార పంటలు సాగు చేయడం వల్ల మొక్కలకి వివిధ దశలలో అవసరాన్ని బట్టి నీరు, ఎరువులు అందించడం వలన పంట ఏపుగా పెరిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని అన్నారు. రైతులకు పెట్టు బడులు తగ్గి నికర ఆధాయం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో 30 మైక్రో ఇరిగేషన్ కంపెనీలు రాయితీ ద్వారా పరికరాలు సరఫరా చేస్తున్నాయినీ రైతుకి నచ్చిన కంపెనీ రిజిస్ట్రేషన్ చేయించాలని తెలిపారు. .ప్రస్తుతం పరిసర ప్రాంతాల మండలాల్లో బొప్పాయి, కర్బూజ, టొమాటో పంటల సాగు చేస్తారు కాబట్టి అర్హత కలిగిన రైతులందరిని నమోదు చేసుకొని ప్రాథమిక సర్వే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాథమిక సర్వే, అంతిమ తనిఖీలపై శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో మదనపల్లె మండల ఉద్యాన అధికారి ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీలేరు మండల ఉద్యాన ఆధికారి సుకుమార్ రెడ్డి, ఎంఐడిసి హరి నారాయణ, ఎంఐఎఒ దుర్గయ్య, ఉమాదేవి, కెప్టెన్ కంపెనీ సిబ్బంది గంగరాజు పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-వీరబల్లి

వినియోగదారుల చట్టాలపై అవగాహన పొందడం ద్వార మోసాలు జయించవచ్చని ఎపిసి ఆర్ఎఫ్ సభ్యులు మేకల దర్బార్ పేర్కొన్నారు. శుక్రవారం మట్లి జడ్‌పి హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దర్బార్‌బాషా మాట్లాడుతూ నిత్యం వినియోగదారులు మోసపోతూనే ఉన్నారని మోసపోకండ ఉండాలంటే వినియోగదారులకు చట్టాలపై అవగాహన అవసరమని అన్నారు. మీరు వాడే పాల పాకెట్లు, కూల్ డ్రింక్స్, కురుకురే పాకెట్లు కాలం చెల్లినవి వాడి అనారోగ్యం పాలు అవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతులు వాడే విత్తనాలు, ఎరువులకు రశీదులు పొందాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టంపై అవగాహన లేదని ప్రతి ఒక్క పౌరుడు అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దర్బార్‌బాషా

క్రైం కార్నర్

ముగ్గురు కోడిపందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

కోడి పందెం స్థావరంపై దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ డి.రమేష్ బాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..శుక్రవారం అగ్రహారం పంచాయతీలోని బండమీదపల్లి తూర్పు వైపుగల బహుదా నది సమీపంలో కొంతమంది కోడిపందెం ఆడుతున్నట్లు పోలీసులకు రహస్య సమాచారం అందిందన్నారు. ఆ మేరకు స్థానిక పోలీస్ సిబ్బంది కోడిపందెం స్థావరంపై దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.2,200లు, రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ డి.రమేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. బి.కొత్త కోట పోలీసుల కథనం మేరకు.. మండలంలోని నాయునిబావి గుట్టమీద నివాసముంటున్న వివాహిత భవిత(25) గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. పలు చోట్ల చూపించుకున్నా డబ్బు ఖర్చు తప్ప జబ్బు నయం కాలేదు. జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు ఆమెను వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.